# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సంగ్రహం

73వ రాజ్యాంగ సవరణ చట్టము వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారాలు, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయింపు – ఉత్తర్వులు జారీ

---

**వ్యవసాయశాఖ & సహకార (ఎఫ్.పి – ॥) శాఖ**

**జి.ఓ.ఎమ్.ఎస్ నెం.1** **తేది: 01.01.08.**

1.జి.ఓ.ఎమ్.ఎస్.నెం.127, వ్యవసాయ& సహకారశాఖ, తేది:01.5.1999

2.జి.ఓ.ఎమ్.ఎస్.నెం.399, వ్యవసాయ& సహకారశాఖ, తేది:27.9.2002

3. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.255, వ్యవసాయ& సహకారశాఖ, తేది:22.8.2007

4. కమీషనర్ మరియు వ్యవసాయ శాఖ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, ఎల్ఆర్. నెం.పిఎల్జి.(3)/ 440/2001, తేది: 23.11.2007

**ఉత్తర్వు:**

గ్రామీణ ప్రాంతాలలో వుండే లక్షలాది ప్రజల అవసరాలను తీర్చడానికి దోహదం చేసే విధంగా పంచాయితీరాజ్ సంస్థలను పునరుజ్జీవనం, బలోపేతం చేయుటకు 73వ రాజ్యాంగ సవరణచట్టం నిర్దేశిస్తుంది. ఈ లక్ష్యసిద్ధికై 73వ రాజ్యాంగ సవరణ చట్టం అధికారాలను, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించే వీలు కల్గిస్తుంది. దీని ద్వారా ఇవి స్వయం పరిపాలక స్థానిక సంస్థలుగా ఈ క్రింది విషయాలలో పని చేయగలుగుతాయి.

ఎ) సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధిల కొరకు ప్రణాళికల రచన

బి) 11వ షెడ్యూలులో పొందు పరచిన అంశాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కొరకు ఉద్దేశించిన పథకాల అమలు

2) రాజ్యాంగంలోని స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ 1994 చట్టం చేయబడింది (1994 సం॥లోని 13వ చట్టం). పంచాయితీరాజ్ సంస్థలకు అధికారులను బదిలీ చేసే బ్లూ ప్రింట్ ప్రణాళిక చేయుటకై భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ 7 రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడియారిటి సూత్రం క్రింద పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించవలసిన 10 ప్రధాన శాఖలకు సంబంధించిన అంశాలను ఆయా సంస్థలు నిర్వహించు విధుల ఆధారంగా గుర్తించింది.

3) సంబంధితశాఖల ప్రస్తుత వ్యవస్థ పని తీరును సమీక్షించుటకు మరియు యాక్టివిటీమ్యాపింగ్ ఆధారంగా పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయవలసిన అధికారాలు, విధులు,బాధ్యతలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయుటకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీవారి సిఫార్సులను పరిశీలించుటకై మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటుచేసింది. ఈ మంత్రివర్గ ఉపసంఘం టాస్క్‌ఫోర్సు కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించినది.

**బదిలీచేయవలసిన అంశాలు:**

4) టాస్క్‌ఫోర్స్ సిఫారసులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మరియు 1 నుండి 3 వరకు గల ప్రభుత్వ ఉత్తర్వులలోని ఉత్తర్వులను తొలగిస్తూ వ్యవసాయశాఖకు సంబంధించిన క్రింద తెల్పిన అంశాలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించడమైనది.

ఎ) భూమి మరియు నీటి సంరక్షణ – (వాటర్‌షెడ్ అభివృద్ధి)

బి) ప్రమాద యాజమాన్యం – ప్రకృతి వైపరీత్యాలు

సి) ప్రోత్సాహక బహుమతులు

5) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీచేయబడిన పై అన్ని కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన వార్షిక ప్రణాళిక తయారు బాధ్యతను ఆయా స్థాయిలలో గల పంచాయితీ రాజ్ సంస్థలు చేపట్టవలయును. విభిన్న పంచాయితీరాజ్ సంస్థల మధ్య వీటి పంపిణీ అనుబంధంలో చూపబడింది.(నిధులతో సహా)

**నిధుల విడుదల:**

6) ఆర్థికశాఖ ద్వారా బడ్జెట్ విడుదల ఉత్తర్వులు సంబంధిత శాఖాధిపతి పేరున విడుదల చేస్తారు. బదలాయించిన అంశాలకు సంబంధించి నిధులను సంబంధిత పంచాయితీరాజ్ సంస్థల పి.డి అకౌంట్స్‌కు సర్దుబాటు చేస్తారు. ఈ నిధులను శాఖాధిపతి వారి పర్యవేక్షణలో ఖర్చు చేస్తారు.

**అకౌంటింగ్ మరియు ఆడిటింగ్:**

7) బదిలీ చేయబడిన నిధుల వినియోగం,జవాబుదారీతనం, ఆడిటింగ్, రికన్సిలియేషన్‌ను చేయించుట పంచాయితీరాజ్ సంస్థల బాధ్యత.

ఈ శాఖకు సంబంధించిన నిధుల వినియోగానికి సంబంధించిన వినియోగపత్రమును పంచాయితీరాజ్ సంస్థలు సమర్పించాలి. బదిలీ చేయబడిన అంశాలకు సంబంధించిన నిధుల అకౌంట్ల నిర్వహణ, వగైరా అన్నీ కూడా ఈ క్రింద తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం తయారుచేసుకోవాలి. ( G.O.Ms.No172 PR&RD (Accounts.1) Dept, dt: 16.05.05 A.P Academy of Rural Development)

<u>సామర్థ్యం పెంపుదల:</u>

8) పంచాయితీరాజ్ సంస్థలు నిర్వహించవలసిన ఈ రకమైన అకౌంట్ల నిర్వహణ & ఆడిటింగ్ రీకన్సీలియేషన్ మొదలైన అన్ని అంశాలకు సంబంధించిన సామర్థ్య పెంపుదల బాధ్యతను ఎపి.అకాడమి ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అపార్డు) చేపడుతుంది.

9) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయబడిన కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన శిక్షణా సామాగ్రి తయారు చేయుటకు వ్యవసాయ కమీషనర్ మరియు డైరెక్టరు వారు (ఏర్పాటు) చేసి అపార్డ్ కమీషనర్ వారి సమన్వయంతో పంచాయితీరాజ్ సంస్థలను ఆయా రంగాలలో బలోపేతము చేయుటకు చర్యలు చేపడతారు.

10) అనుబంధం '2' లో చూపిన విధంగా బదిలీ అయిన అన్నీ అంశాలకు సంబంధించిన వివరాలను వాటిని అమలుచేసే అధికారులు సంబంధింత పంచాయితీరాజ్ సంస్థలకు నివేదికలు పంపించవలెను.

<u>సాధారణ సూచనలు:</u>

11) లబ్దిదారులకు, సర్వీస్ శాఖలకు మధ్య మెరుగైన సమన్వయం సంబంధాలను పెంపొందించుటకు సేవల సమర్థంగా అందుబాటులో ఉంచుటకు కీలకమైన లోటుపాట్లను భర్తీ చేయుటకు పంచాయితీరాజ్ సంస్థలు కృషి చేయాలి.

12) అమలులో ఉన్న అన్ని సూచనలను, ఉత్తర్వులను తెలుగులో తర్జుమా చేసి ఎన్నికైన ప్రతినిధులకు పంపిణీ చేయాలి.

13) వ్యవసాయ కమీషనర్ మరియు డైరెక్టరు వారు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారి ఉత్తర్వు ప్రకారం)

అజయ్ కల్లామ్

( ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఆ. ప్ర )

- కమీషనర్ & వ్యవసాయశాఖ డైరెక్టర్, ఆ.ప్ర, హైదరాబాద్
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ
- కమీషనర్, సమాచార & ప్రజాసంబంధాలు, ఆ.ప్ర, హైదరాబాద్
- జిల్లా కలెక్టర్‌లకు

కాపి టు:

- ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి
- పి.యస్ టు మినిష్టర్ ( వ్యవసాయశాఖ)
- పి.యస్ టు ఎపిసి & ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ & సహకారశాఖ
- పి.యస్ టు ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ( వ్యవసాయ శాఖ)
- వ్యవసాయ & సహకారశాఖలకు సంబంధించిన సెక్షన్‌లకు